# దేవునికి సంబంధించిన ప్రశ్నలు

## దేవుడు మనలను ఎందుకు సృష్టించాడు?

మనందరికీ తెలుసు మన శరీరావయవాలు, మన కళ్ళు, ముక్కు, మెదడు, గుండె అన్నింటికీ స్పష్టమైన లక్ష్యముంది. అలాంటప్పుడు వీటన్నింటిని కలిగి ఉన్న వ్యక్తికి ఒక స్పష్టమైన లక్ష్యం ఉండదా? దేవుడు, అత్యంత వివేకవంతుడు. ఆయన మనలను లక్ష్యరహితంగా తిరగడానికి పుట్టించలేదు. కేవలం మన వాంఛలు, కోరికలు తీర్చుకోడానికి పుట్టించలేదు. ఈ జీవితం ఒక పరీక్ష అని దేవుడు అన్నాడు. ప్రతి మనిషీ పరీక్షించబడుతున్నాడు. ఎవరు దేవుని గుర్తించి ఆయన చూపించిన మార్గంలో నడుస్తారన్నది చూస్తున్నాడు. దేవుడు ఇలా సెలవిచ్చాడు :

> "మేము మానవుని పరీక్షించడానికి అతనిని ఒక మిశ్రమ వీర్యబిందువుతో సృష్టించాము. ఈ లక్ష్యం కోసం మేము అతనిని వినేవాడుగా, చూసేవాడుగా చేశాము. మేము అతనికి మార్గం చూపాము. ఇక అతను కృతజ్ఞత తెలిపేవాడైనా కావచ్చు, లేదా సత్యాన్ని తిరస్కరించేవాడైనా కావచ్చు." **(దివ్యఖుర్ఆన్ : 76:2-3)**

చాలా మందికి దేవుని విశ్వసించడం అనేది సమస్య కాదు, కాని దేవుని విశ్వసించిన తర్వాత నడిచే మార్గమే వారికి సమస్య అవుతుంది. అంటే, మనిషి చేసే పనులకు జవాబు చెప్పుకోవడం, ఆచరణల ప్రకారం అతనిపై తీర్పు చెప్పబడడం అనేది చాలా మందికి తాము కోరుకున్న జీవితం గడపడానికి ఇబ్బందికరంగా ఉంటుంది. ఈ జీవితంలో పరీక్ష అనేది అందుకే ఉంది. మన వాంఛలు, ఆకాంక్షలు, గర్వాహంకారాలను వదిలి దేవుని ముందు వినమ్రులై, విధేయులై ఉండడమే ఆ పరీక్ష.

## దేవుడు ప్రజలను ఎందుకు పరీక్షిస్తాడు?

దేవునికి ఎలాంటి అవసరం లేదు. దేనిని సృష్టించవలసిన అవసరం ఆయనకు లేదు. దేనినీ పరీక్షించవలసిన అవసరం కూడా ఆయనకు లేదు. మన విశ్వాసం వల్ల ఆయనకు ఎలాంటి లాభమూ లేదు. మన అవిశ్వాసం వల్ల ఆయనకు ఎలాంటి నష్టమూ లేదు. నిజానికి మనల్ని సృష్టించడమన్నది, మనల్ని పరీక్షించడమన్నది ఆయనకున్న అపరిమితమైన వివేకవివేచనలప్రకారం జరిగింది. ఆవిధంగా ఆయన గురించి తెలుసుకునే అవకాశాన్ని మనకు కల్పించాడు. దేవునికి భవిష్యత్తు తెలుసు. మన జీవితంలో, జీవితానుభవాలద్వారా ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటామన్నదే ముఖ్యం.

## మనకు నిజంగానే ఎంపిక స్వేచ్ఛ ఉందా?

సర్వ శక్తిమంతుడు, సర్వజ్ఞాని అయిన దైవానికి మన ఇష్టా అయిష్టాల గురించి తెలుసు. అయితే ఆయన మనకు ఆయన్ని గుర్తించే, విశ్వసించే విషయంలో స్వేచ్ఛను ప్రసాదించాడు. ఆయన కోరుకుంటే అందరికీ మార్గదర్శనం చూపేవాడే, ఆయన సర్వశక్తిమంతుడు. కానీ ఆయన్ని విశ్వసించడానికి ఎవరినీ బలవంతపెట్టలేదు. మానవునికి బుద్ధీ జ్ఞానాలిచ్చి స్వేచ్ఛను ప్రసాదించాడు. కాబట్టీ మనం చేసే ప్రతీ పని ఆయన ఆమోదయోగ్యం అని భావించరాదు. ఏది మంచిదో ఏది చెడ్డదో ఆయన తన ప్రవక్తల ద్వారా మానవాళికి తెలియ పరిచాడు.

## దేవుడు ఎందుకు తనను తాను మనముందు బహిర్గతం కాలేదు?

మహావివేకవంతుడు, అత్యంత జ్ఞానవంతుడైన దైవం తనను గుర్తించడానికి ఎన్నుకున్న మార్గం; చిహ్నాల-సూచనల ద్వారా ఆయన్ని గుర్తించాలి. ఇది జీవితంలోని పరీక్షలో ఒక భాగం. ఆయన మనకిచ్చిన యోగ్యతలను ఉపయోగించి ఆయన్ను గుర్తించడం అన్నది మన బాధ్యత. అంటే ఎవరైతే నిజాయితీగా, విధేయతతో హేతుబద్ధంగా ఆలోచిస్తారో వారే ఆయన్ను గుర్తిస్తారు. ఆయన్ను విశ్వసిస్తారు.

## ప్రపంచంలో ఈ బాధలు ఎందుకున్నాయి?

వివిధ ప్రజలు భిన్నవిధాలుగా పరీక్షలకు గురవుతున్నారని, కష్టాలపాలవుతున్నారన్న వాదన దేవుని ఉనికిని నిరాకరించే వాదన కాదు. సర్వశక్తిమంతుడైన దేవునికి విరుద్ధమైన వాదనేమీ కాదు. నిజానికి మంచి అయినా, చెడయినా దేవుని అనుమతి తోనే జరుగుతుంది. ఇది మన పరీక్షలో భాగమే. మనకు ఏం జరగబోతుందో దానిపై మన అదుపు లేదు. అయితే మనం ఎలా ప్రతిస్పందిస్తామన్నది మన చేతుల్లో ఉంది. ఆ ప్రతిస్పందనపైనే మన గురించి దేవుడు తీర్పు చెబుతాడు. ఈ ప్రపంచం క్షణమాత్రమైనది, అశాశ్వతమైనది. అయితే పరలోకంలో పూర్తి న్యాయం అనేది శాశ్వతమైనది. ఈ జీవితంలో ఎదురైన అన్యాయాలకు, దౌర్భాగ్యాలకు పరిహారం మాత్రమే కాదు అంతకన్నా చాలా ఎక్కువైనది.

## దేవుడు ప్రజలను ఎందుకు శిక్షిస్తాడు?

నేరము శిక్ష అన్న భావనను ఎవరూ వ్యతిరేకించలేరు. న్యాయం స్థాపించడానికి అది అవసరం. మనం ఎలా జీవించాలనుకుంటున్నామో అలా జీవించే యోగ్యతతో దేవుడు మనలను సృష్టించాడు. అయితే, మన ఆచరణలకు మనం జవాబు చెప్పుకోవలసి ఉంది. దేవుని ఆదేశాలను నిజాయితీగా పాటించేవారు దేవుని కారుణ్యాన్ని పొందుతారు. స్వర్గంలో ప్రవేశిస్తారు. దేవుని తిరస్కరిస్తూ ఈ లోకంలో తమ జీవితలక్ష్యం గురించి నిర్లక్ష్యానికి గురైనవారు తమకు నచ్చినట్లు జీవిస్తున్నారు. వారు తమ ఆచరణలకు జవాబు చెప్పుకోవలసి ఉంటుంది. ఎవరు దేవుని నిందించలేరు. దేవుడు ప్రజలను శిక్షించడానికి సృష్టించలేదు. నిజానికి ప్రజలపై కారుణ్యం, సౌకర్యం ఆయన కోరుకున్నాడు. మనం ఎలా జీవిస్తామన్నది దేవునికి తెలుసన్న వాస్తవం వల్ల మనకు లభించిన ఆచరణలస్వేచ్ఛ వల్ల చేసే పనులపర్యావసానంలో ఎలాంటి మార్పు రాదు. మన బాధ్యత నుంచి తప్పించుకోలేము. ఇస్లామ్ ఒక ఆచరణాత్మకమైన ధర్మం. దేవుని కారుణ్యం పట్ల ఆశ, దేవుని శిక్ష గురించిన భయం, ఈ రెండింటి మధ్య సమతుల్యాన్ని ప్రోత్సహిస్తుంది. నిర్మాణాత్మకమైన, మంచి జీవితం గడపడానికి ఈ రెండు చాలా అవసరం. దేవుడు చాలా కరుణామయుడు. అలాగే అత్యంత న్యాయశీలుడు. తీర్పుదినమే లేనట్లయితే, దేవుని పరిపూర్ణ న్యాయానికి అది విరుద్ధమవుతుంది. అప్పుడు జీవితమే అన్యాయమవుతుంది.

## ముగింపు

మనం ఇక్కడ బహుశా ఓ ఎనభై సంవత్సరాలు బ్రతుకుతామేమో. అంతేనా మనం. లేక మరో జీవితం కూడా ఉందా? మనం ఎలాంటి లక్ష్యమూ లేని అభివృద్ధి చెందిన కోతులం మాత్రమేనా? మనకు కేవలం భౌతికావసరాలు మాత్రమే ఉన్న జీవులమా? లేక మనకు ఆధ్యాత్మిక అవసరాలు కూడా ఉన్నాయా?

నిజాయితీగా ఆలోచించేవారికి, దేవుని గురించి స్పష్టమైన అవగాహన కోరుకునే వారికి మా సూచన ఒక్కటే. దేవుని ఈ క్రింది విధంగా కోరుకోవాలి :

**"ప్రభూ! నువ్వు గనుక ఉంటే నాకు సరయిన మార్గం చూపించు"**. ఈ ప్రార్థన వల్ల లభించే ఫలితాలు చూసి మీరే ఆశ్చర్యపోతారు.

# నాస్తికత్వం

## ఇస్లామీయ దృక్పథం



**"మేము త్వరలోనే వారికి మా సూచనలను వారి చుట్టూ ఉన్న ప్రపంచంలోనూ చూపిస్తాము. వారిలోనూ చూపిస్తాము. చివరకు ఈ ఖురాన్ నిస్సందేహంగా సత్యమైనదని వారికి విశదమైపోతుంది." దివ్యఖుర్ఆన్ 41:53**


సంప్రదించండి

ఇస్లామిక్ ఇన్ఫర్మేషన్ సెంటర్

040 - 6832 7832 - Hyderabad

మౌలిక విషయాలు
తెలుసుకుందాం

040 - 6832 7832
Toll Free 1800 572 3000
www.discovertruepath.com
You Tube : DiscoverTruePath

**ఈ కరపత్రం దేవుని విశ్వసించడానికి సంబంధించి ఇస్లామీయ దృక్పథాన్ని పరిచయం చేస్తుంది. దేవుడు తన ఉనికి చిహ్నాలను ఎలా తెలియజేస్తున్నాడో ఇందులో వివరించడం జరిగింది. దేవుడు తన సహజమైన సృష్టి ద్వారాను, తన వాక్యాల అవతరణ ద్వారాను ఈ చిహ్నాలను తెలియజేశాడు. ఇవి నాస్తికుల అనేక ప్రశ్నలకు జవాబులిస్తాయి.**

దేవుడు తన చిహ్నాల ద్వారా తన ఉనికిని గుర్తించాలని మనకు పిలుపునిస్తున్నాడు. తనను గుర్తించడానికి ఈ చిహ్నాలను పరిశీలించాలని, వాటి గురించి ఆలోచించాలని చెబుతున్నాడు. కొందరు ఈ చిహ్నాలను గుర్తిస్తారు. తమ చుట్టూ ఉన్న దేవుని సృష్టిని గురించి తెలుసుకుంటారు. కాగా మరి కొందరు ఇదంతా అర్థరహితమని కొట్టి పారేస్తారు. అయితే ప్రతి వ్యక్తిలోను దేవుని విశ్వసించే లక్షణాన్ని దేవుడు అతని ప్రవృత్తిలోనే ఉంచాడు. విశ్వసించే ఈ లక్షణాన్ని మనిషి అణిచేయనూ వచ్చు లేదా దాన్ని మరింత పెంపొందించుకోనూ వచ్చు.

> ముఖ్యమైన విషయమేమంటే, దేవుడు నిజాయితీగా దైవమార్గదర్శకత్వాన్ని కోరుతున్న వారందరికీ దారి చూపుతాడు. దేవుడు ఇలా తెలియజేశాడు : **“తనవైపు తిరిగిన వారికే దేవుడు మార్గం చూపిస్తాడు”** (దివ్యఖుర్‌ఆన్ : 13:27)

ఈ మార్గదర్శనం లభించాలంటే మనిషిలో నిష్పక్షపాతంతో కూడిన వైఖరి ఉండడం అవసరం. దేవుడున్నాడన్న అవకాశాలపై నమ్మకం అవసరం. ఈ వైఖరి కొందరికి కాస్త ఇబ్బందిగాను, చికాకుగాను ఉండవచ్చును. కాని ఇలాంటి వైఖరి లేకుండా ఎంత సమాచారం సేకరించినా, ఎలాంటి వాదనలు వినిపించినా

> ఇస్లామ్‌కు, క్రైస్తవానికి మధ్య ఉన్న తేడాల దృష్ట్యా క్రైస్తవంపై ఉన్న చాలా విమర్శలు ఇస్లామ్‌కు వర్తించవన్నది కూడా గుర్తించాలి.

దేవుని విశ్వసించడం సాధ్యం కాదు. నిజానికి ఈవిషయమై దేవుడు హెచ్చరిస్తున్నాడు. దేవుని చిహ్నాల విషయంలో గర్వంతోను, అహంకారంతోను చూసేవారు నిజానికి తమ అవిశ్వాసానికి మరింత మద్దతు మాత్రమే పొందుతారు. అందువల్ల నిజాయితీగా, స్వచ్ఛమైన మనస్సుతో సత్యం తెలుసుకోవాలనుకునే ఆకాంక్ష కలవాడు ఇందులో ఉన్న సమాచారం ద్వారా ప్రయోజనం పొందుతారని మేము ఆశిస్తున్నాము. ఈ సమాచారం దేవుని సరికొత్త కోణంలో అర్థం చేసుకోడానికి ఉపయోగపడుతుందని, సహకరిస్తుందని నమ్ముతున్నాము.

## విశ్వసించడానికి కారణాలు

సృష్టికర్తను విశ్వసించడానికి ఈ క్రింది మూడు కారణాలు హేతుబద్ధమైనవి

## 1. విశ్వావిర్భావం

సృష్టికర్తను విశ్వసించడానికి మొట్టమొదటి కారణం విశ్వావిర్భావానికి సంబంధించినది. ఒక ఎడారిలో నడుస్తున్నప్పుడు గడియారం దొరికితే ఎలా ఉంటుందో ఊహించండి. మనకు తెలుసు గడియారం గాజుతో చేయబడింది. గాజు కూడా ఇసుక నుంచే వచ్చింది. ప్లాస్టిక్‌ను చమురు నుంచి తయారు చేస్తారు. లోహాలను నేలనుంచి తవ్వితీస్తారు. ఇవన్నీ ఎడారిలో కూడా ఉంటాయి. కాబట్టి ఆ గడియారం దానికదే ఏర్పడిందని మీరనుకోగలరా?

> “వారు ఏదీ లేకుండా సృష్టించబడ్డారా? లేక తమను తామే సృష్టించుకున్నారా?”
> **(దివ్యఖుర్‌ఆన్ 52:35)**

సూర్యుడు ప్రకాశించాడు, గాలులు వీచాయి, పిడుగులు కురిశాయి, చమురు నేలపైకి ఉబికి వచ్చింది, ఎడారి ఇసుకతో, లోహాలతో కలిసిపోయింది, లక్షల సంవత్సరాల క్రమంలో ఆ గడియారం దానికదే యాధృచ్ఛికంగా తయారైపోయింది అని భావిస్తారా? ఆధునిక విజ్ఞానశాస్త్రం ప్రకారం ఈ విశ్వం అనంతమైనది కాదు. దీనికి ఒక ప్రారంభం ఉంది. ఈ విశ్వం ఎక్కడి నుంచి ప్రారంభమైంది. మానవ అనుభవాలవల్ల కాని, హేతుబద్ధ ఆలోచనలవల్ల కానీ తెలిసేదేమిటంటే, ప్రారంభం ఉన్న ఏదైనా గాని శూన్యం నుంచి ఉనికిలోకి రాదు. అలాగే ఏదీ దానికదే ఉనికిలోకి రాదు. అందువల్ల ఒక మహోన్నత శక్తి ఏదో విశ్వాన్ని సృష్టించిందని మనం హేతుబద్ధంగా భావించవచ్చు. ఈ మహోన్నతశక్తి చాలా బలమైనది, చాలా తెలివైనది. అందువల్లనే ఈ మహావిశ్వాన్ని సృష్టించింది. ఈ విశ్వం పనిచేయడానికి అవసరమైన విజ్ఞానశాస్త్ర నియమాలను సృష్టించింది. అంతేకాదు, ఈ మహోన్నత శక్తి కాలాతీతమైనదనీ, స్థలాతీతమైనదని కూడా మనం హేతుబద్ధంగా భావించవచ్చు. అంటే స్థలకాలాలు ఈ శక్తికి వర్తించవు. ఎందుకంటే స్థలము, కాలము, సమయము అనేవి విశ్వంతో పాటే ఉనికిలోకి వచ్చాయి. వీటిన్నింటి గురించి ఆలోచిస్తే మనకు దేవుని గురించిన మౌలికమైన అవగాహన వస్తుంది. ఆయనే ఈ విశ్వానికి సృష్టికర్త.

## 2. విశ్వంలో పరిపూర్ణత

సృష్టికర్త ఉన్నాడని చెప్పడానికి రెండవ ఆధారం సంక్లిష్టమైన మన విశ్వంలో ఉన్న పరిపూర్ణమైన సమతుల్యం, సమగ్రత. ఈ మహావిశ్వం, అత్యంత సంక్లిష్టమైన ఈ నిర్మాణం ఏదో యాధృచ్ఛికంగా, ఎలాంటి పర్యవేక్షణ లేకుండా దానికదే ఉనికిలోకి రాగలదా? విశ్వంలోని అనేక అంశాలు ఇక్కడ జీవానికి తోడ్పడేవిగా ఉన్నాయన్నది తెలుస్తోంది. ఉదాహరణకు సూర్యుని నుంచి భూమికి మధ్య ఉన్న దూరం, భూమి ఉపరితలానికి ఉన్న మందం, భూపరిభ్రమణ వేగం, వాతావరణంలో ఆక్సిజన్ శాతం, చివరకు భూమి కాస్త ఒరిగి ఉండడం ఇవన్నీ చెప్పేది ఆ విషయాన్నే. ఇందులో ఏ కాస్త తేడా వచ్చినా జీవం అనేది భూమిపై మిగలదు. ఒక గడియారం ఖచ్చితమైన సమయాన్ని చూపించాలంటే ఒక తెలివైన నిపుణుడు దాన్ని తయారు చేసినట్లే, భూమి కూడా సూర్యుని చుట్టు ఖచ్చితమైన సమయంలో తిరుగుతుందంటే దాన్ని తయారు చేసినవాడు కూడా ఉండాలి. అలా కాకుండా దానికదే తయారవుతుందా? విశ్వంలో ఉన్న క్రమబద్ధవ్యవస్థ, మనలోపల ఉన్న క్రమబద్ధమైన వ్యవస్థ వీటన్నింటిలో ఉన్న ఖచ్చితమైన చట్టాలు, సూత్రాలు పరిశీలిస్తే వీటన్నింటినీ నిర్వహించేవాడు ఉన్నాడని భావించడం హేతుబద్ధమైన ఆలోచన కాదా? ఈ నిర్వాహకుడిని ఉత్తమమైన రీతిలో వివరించే భావనే దైవభావన. దేవుడు ఉన్నాడన్న భావనే దీనిని ఉత్తమమైన రీతిలో వివరిస్తుంది. ఆయనే ఈ వ్యవస్థను సృష్టించాడు. ఇస్లామ్ వైజ్ఞానిక పరిశోధనను, హేతుబద్ధమైన ఆలోచనలను ప్రోత్సహిస్తుందని ఈ సందర్భంగా మనం గుర్తుంచుకోవాలి. దేవుడు తన సృష్టిలో రూపొందించిన అనేక అంశాలను అర్థం చేసుకోడానికి సైన్సు తోడ్పడుతుంది. అలాగే దేవుని శక్తిసామర్థ్యాలు, ఆయన వివేకవివేచనలను అంచనా వేయడానికి సహాయపడుతుంది. వైజ్ఞానిక ఆవిష్కరణల్లో సాధించిన విజయాలు, మనచుట్టు ఉన్న వివిధ ప్రక్రియలు, నిర్మాణాల్లోను ఉన్న సహజమైన జలచక్రం, గురుత్వాకర్షణ ఇవన్నీ మనకు దేవుని ఉనికి గురించి, సృష్టికర్త, పోషకుడి ఉనికి గురించి సూచించే చిహ్నాలు. ఇవి దేవుని ఉనికిని నిరాకరించడానికి ఆధారాలు కావు.

## 3. దేవుని తరఫునుంచి అవతరణలు

**మూడవ ఆధారం, దేవుని తరఫున, దేవుని ఉనికికి సాక్ష్యాలుగా మానవాళి కోసం పంపబడిన అవతరణలు**

ఇస్లామ్ ధర్మగ్రంథం దివ్యఖుర్‌ఆన్ ముఖ్యోద్దేశాలలో ఒకటి సృష్టికర్త సృష్టి గురించి హేతుబద్ధంగా ఆలోచించడం ద్వారా ఆయనను విశ్వసించడం. దివ్యఖుర్‌ఆన్‌లో దేవుడు – విశ్వంలోను, మనలోను ఉన్న అద్భుతమైన నిర్మాణాలను, సంక్లిష్టాలను చూడాలని, ఆలోచించాలని బోధిస్తున్నాడు. వాటిని పరిశీలిస్తే మనం ఒక ఉద్దేశం, ఒక నిర్మాణం, ఒక లక్ష్యం కోసం సృష్టించబడ్డామని స్పష్టంగా అర్థమవుతుంది. ఉదాహరణకు దేవుడు ఇలా తెలియజేశాడు :

**“వివేకం ఉన్నవారికి భూమ్యాకాశాలనిర్మాణంలోను, రేయింబవళ్ళు ఒకదాని వెంట ఒకటి చేసే నిరంతరమైన పయనంలో, ప్రజాబాహుళ్యానికి ఉపయోగపడే వస్తువులు మోసుకుంటూ నదులలో, సముద్రాలలో సంచరించే ఓడలలో, పైనుండి అల్లాహ్ కురిపించే వర్షపు నీటిలో – తద్వారా ఆయన మృతభూమికి ప్రాణం పోస్తాడు. (ఈ ఏర్పాటు ద్వారా) భువిలో వివిధ ప్రాణులను వర్ధిల్లజేస్తాడు – వాయువుల సంచారంలో, భూమ్యాకాశాలమధ్య అల్లాహ్ ఆదేశాలకు కట్టుబడి ఉన్న మేఘమాలికలలో అసంఖ్యాకమైన సూచనలు కానవస్తాయి”**

**దివ్యఖుర్‌ఆన్ 2:164**

దివ్యఖుర్‌ఆన్ దేవుని వాక్కులని చెప్పడానికి స్పష్టమైన నిదర్శనాలున్నాయి.

## దివ్యఖుర్‌ఆన్

- ఇందులో ఎలాంటి లోపాలు, వైరుధ్యాలు లేవు.
- ఇతర ధార్మిక గ్రంథాలమాదిరిగా కాకుండా, అరబీ భాషలో అవతరించిన కాలం నుంచి నేటి వరకు ఒక్క పదం కూడా మార్పుచెందకుండా భద్రంగా ఉన్న గ్రంథం.
- సరళమైన, స్వచ్ఛమైన, విశ్వజనీనమైన సందేశం ఉంది.
- మనిషిలో సహజంగా దేవునిపై ఉండే అంతర్గత
- నమ్మకాన్ని, మనిషి వివేక వివేచనలను ఉద్దేశిస్తూ మాట్లాడేసందేశం.
- పద్నాలుగు వందలసంవత్సరాల కాలం నాటి గ్రంథం. ఆ కాలంలోని ప్రజలకు తెలియని ఎన్నో వైజ్ఞానిక విషయాలు, కేవలం ఇటీవలి కాలంలో శాస్త్రవేత్తలు కనుగొన్న వైజ్ఞానిక విషయాలున్న గ్రంథం. ఉదాహరణకు, జీవులన్నింటికి నీరే మూలమమని చెప్పడం (దివ్యఖుర్‌ఆన్ : 21:30), విశ్వవ్యాకోచం గురించి చెప్పడం (దివ్యఖుర్‌ఆన్ : 51:47), సూర్య చంద్రులకక్ష్యలగురించి చెప్పడం.
- (దివ్యఖుర్‌ఆన్ 21:33)
- ఆ కాలంలోని ప్రజలకు తెలియని ఎన్నో చారిత్రక విషయాలు తెలియజేయడం. అలాగే అనేక భవిష్యవాణులు వినిపించడం. అవన్నీ తర్వాత సత్యాలయ్యాయి.
- నిరక్షరాస్యుడైన ప్రవక్త ముహమ్మద్ (స)పై దివ్యఖుర్‌ఆన్ అవతరించడం. అయినా అరబీ భాషలో అద్భుతమైన సాహిత్య విలువలతో అలరారే దివ్య ఖుర్‌ఆన్ ఆయన ద్వారా మానవాళికి అందడం. ఇది ఎలా జరిగిందంటే దీనికి హేతుబద్ధమైన వివరణ ఒక్కటే, ఇది దేవుని తరఫునుంచి అవతరించిన గ్రంథం.

> లక్షలాది ప్రజలు దివ్యఖుర్‌ఆన్‌లోని ప్రతి అక్షరాన్ని కంఠస్తం చేస్తారు

> దివ్యఖుర్‌ఆన్ పాఠకులను కదిలిస్తుంది. పాఠకులపై బలమైన ప్రభావాన్ని వేస్తుంది